
ఛత్రినాకలో ధ్వజారోహణలో పాల్గొన్న ప్రతినిధులు


ఉప్పుగూడ మహంకాళికి బోనం తీసుకొస్తున్న ముదిరాజ్ సంఘం ప్రతినిధులు


బోనాల వేడుకల్లో కేడి దినేష్, అశోక్ తదితరులు


చందన్‌వాడిలో పూజలు చేస్తున్న కోటి శైలేష్ కురుమ


దుర్గానగర్‌లోని తుల్జాభవాని ఆలయంలో పూజలు చేస్తున్న దర్పల్లి నర్సింహ, శంకర్‌రావు


బంగారు బోనానికి స్వాగతం పలుకుతున్న సింహవాహిని ఆలయ కమిటీ ప్రతినిధులు


ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించిన గోల్కొండ ఏరియా ఆసుపత్రి వైద్య బృందం


బుజిలి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తున్న వాణిశ్రీ, శ్రీకాంత్‌చారి తదితరులు

బోనం..ఘనం


గాజుల అలంకరణలో రేణుకా ఎల్లమ్మ

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గురువారం ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు చేశారు. డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించారు. అలాగే గోల్కొండ అమ్మవారికి 7వ బోనం పూజ వైభవంగా నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. - అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


లాల్‌దర్వాజా ఆలయం వద్ద సిటీ కళాశాల విద్యార్థుల సందడి


జగదాంబిక మహంకాళి అమ్మవారి చావా ఊరేగింపు


బంగారు ముత్యాలమ్మ ఆలయంలో సల్లకుండ ఊరేగింపు


ఇందిరానగర్‌లో నల్లపోచమ్మ ముత్యాలమ్మ ఘటం ఊరేగింపు


మీరాలంమండిలో పూజలు చేస్తున్న కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఈఓ అన్నపూర్ణ దంపతులు


గోదేకబర్ మాతా ఆలయంలో..బీజేపీ గోల్కొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరహరి తదితరులు


అమ్మవారికి లక్ష పుష్పార్చన చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు రాఘవేందర్, కుటుంబ సభ్యులు


చందన్‌వాడిలో..

లాల్‌దర్వాజా బోనాలపై అన్నిశాఖల సమన్వయ సమావేశం

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఆలయ ప్రాంగణంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు ఐఏఎస్ పర్యవేక్షణలో కొనసాగిన ఈ సమావేశంలో ఆదివారం బోనాలు, సోమవారం ఊరేగింపు సందర్భంగా భక్తులకు అసౌకర్యాలు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సదుపాయాల విషయమై చర్చించారు. అన్నిశాఖల అధికారులు ఒకరికొకరు సమన్వయం చేసుకొని ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా చూడాలని ఛత్రినాక ఏసీపీ సి.హెచ్.చంద్రశేఖర్ సూచించారు.


సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు

జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ వెంకన్న, బండ్లగూడ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఛత్రినాక పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.ప్రసాద్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

'క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు'

గోల్కొండ: క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నగర క్రైం బ్రాంచ్ ఏసీపీ కె.ఎం.కిరణ్ కుమార్ అన్నారు. గురువారం టోలిచౌకీ రవీంద్ర భారతి పాఠశాలలో కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు సమాజంపై బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. అనంతరం కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, డీన్ ప్రయామనీష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నగర క్రైం బ్రాంచ్ ఏసీపీ కె.ఎం.కిరణ్‌కుమార్

పోలీసుల సాంకేతిక పరిజ్ఞానం అద్భుతం

గోల్కొండ: పోలీసుల సాంకేతిక పరిజ్ఞానం అద్భుతమని సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్ అన్నారు. గురువారం మెహిదీపట్నంలోని డీసీపీ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభకనబరిచిన పోలీసులకు ఆయన బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ రాకేష్‌కు ఆయన ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలో జరుగుతున్న నేరాలు రోజు రోజుకు తగ్గుతున్నాయన్నారు. పోలీసులు అవలంబిస్తున్న సాంకేతిక పద్ధతుల ముందు నేరగాళ్లు చేతులెత్తేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టోలిచౌకీ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, గోల్కొండ ఇన్‌స్పెక్టర్ డి.సైదులు తదితరులున్నారు.


కానిస్టేబుల్ రాకేష్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న సౌత్ వెస్ట్ జోన్ డీజీపీ చంద్రమోహన్

బీపీడీఏవీ పాఠశాలలో 'స్పెల్ బీ' అవార్డుల ప్రదానోత్సవం


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సంతోష్‌నగర్: బ్రహ్మప్రకాశ్ డీఏవీ పాఠశాలలో గురువారం స్పెల్ బీ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 2024–25 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో ఈ పోటీలు జరిగాయి. 5వ తరగతి విద్యార్థులు పి.శ్రీహిత 59వ ర్యాంక్, జ్ఞానదిత్య 73వ ర్యాంక్, బి.జాన్వీ అభినయ, ఇషి 74వ ర్యాంక్, 6వ తరగతి విద్యార్థి ఎ.రిత్విక్ చౌదరి 15వ ర్యాంక్, 7వ తరగతి విద్యార్థి స్వరిత్ లయక్ 21వ ర్యాంక్, 8వ తరగతి విద్యార్థులు హరికేశవ్ 61వ ర్యాంక్, ఆర్యవీర్ 66వ ర్యాంక్, 9వ తరగతి విద్యార్థి సాయి అనుప్రియ 69వ ర్యాంక్, 10వ తరగతి విద్యార్థులు కె.తేజస్విని 7వ ర్యాంక్, ప్రణయ్ 47వ ర్యాంక్, లలిత్ ఆదిత్య 59వ ర్యాంక్ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ వి.ఎస్.ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను బీపీడీఏవీ పాఠశాల చైర్మన్ కె.మధుబాల, ఎల్ఎంసీ సభ్యులు, డీఏవీ పాఠశాల ఏఆర్ఓ ఆనందవల్లి, పాఠశాల ప్రిన్సిపాల్ వి.ఎస్.ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వైభవంగా గాలి పోచమ్మ ఆలయ వార్షికోత్సవాలు

గౌలిపురా: అంబికానగర్‌లోని గాలి పోచమ్మ ఆలయంలో గురువారం 10వ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వార్షికోత్సవంలో భాగంగా గురువారం ఉదయం 6 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, గౌరిపూజా, సహస్ర అరాధన, సర్వతోభద్ర మండల ఆరాధన, గాలి పోచమ్మ అమ్మవారికి 9 కలశ అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజపాగ అర్జున్, ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల లక్ష్మీకాంత్, జెర్రిపోతుల తరుణ్‌రాజ్, కోశాధికారి బంగం ఈశ్వర్, సలహాదారులు పి.రాజు యాదవ్, మామిడి కృష్ణ, వై.బాబురావు, ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, జెర్రిపోతుల జైపాల్ పాల్గొన్నారు.


వార్షికోత్సవ పూజల్లో కమిటీ ప్రతినిధులు

సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలి


మాట్లాడుతున్న బత్తిని సుదర్శన్‌రెడ్డి

సుల్తాన్‌బజార్: రాష్ట్రంలోని అన్ని మెడికల్ కళాశాలలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కోఠిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, ప్రధాన కార్యదర్శి జె.సురేష్ కల్యాణ్ మాట్లాడుతూ..సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్‌కు జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్‌గా పదోన్నతి కల్పించాలని అలాగే ఫార్మసీ ఆఫీసర్స్‌ను సీనియర్ ఫార్మసి ఆఫీసర్స్‌గా ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై త్వరలోనే ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్‌బాబు, కోశాధికారి యాదయ్య, గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, సలహాదారులు అహ్మదుల్లాఖాన్, శ్రీధర్‌రెడ్డి, ఖలీల్, ఉదయ్‌ప్రసాద్, రాజశేఖర్ నాయక్, రవి కుమార్ పాల్గొన్నారు.

డీడీ వెంకటయ్య సస్పెన్షన్‌పై టీఎన్జీఓస్ నేతల ఆందోళన


ఆందోళన చేస్తున్న టీఎన్జీఓస్ నేతలు

సుల్తాన్‌బజార్: స్వల్ప విషయమై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖలో డీడీగా పనిచేస్తున్న వెంకటయ్యను ప్రభుత్వం సస్పెండ్ చేయడంపై టీఎన్జీఓస్ డీఎంహెచ్ఎస్ యూనిట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం కోఠిలోని డీఎంహెచ్ఎస్‌లో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ టీఎన్జీఓ డీఎంహెచ్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు దేవాదాస్, హరిల అధ్యక్షతన డీఎంఈ కార్యాలయాన్ని ముట్టడించారు. శాఖపరమైన ఇబ్బందులు ఉంటే డీఎంఈ స్థాయిలో పరిష్కరించాలని టీఎన్జీఓస్ నేతలు డీఎంఈ కోరారు. దానికి డీఎంఈ ఈ విషయమై మంత్రి దామోదర రాజనర్సింహా, కార్యదర్శి క్రిస్టీన దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో టీఎన్జీఓ నాయకులు నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి కిరణ్, చక్రధర్, చంద్రశేఖర్, దుర్గభవాని తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు



అబిడ్స్: రిజిస్ట్రేషన్ శాఖ హైదరాబాద్ జిల్లా నూతన రిజిస్ట్రార్ ఫణిందర్‌కు టీఎన్జీఓస్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, సబ్‌రిజిస్ట్రార్ పూర్వానాయక్‌లు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గురువారం జిల్లా రిజిస్ట్రార్ ఫణిందర్‌కు పలు సబ్ రిజిస్ట్రార్‌లు, సిబ్బంది, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

సన్మానం


ఏసీపీ సుదర్శన్‌ను సత్కరిస్తున్న అజిత్ హిందుజ, మహేష్ ఉపాధ్యాయులు

అబిడ్స్: గోషామహల్ డివిజన్ ఏసీపీ సుదర్శన్‌ను ఆర్టీఏ యాక్టివిస్ట్ అజిత్ హిందుజ, నవభారత్ సమాచార్ చైర్మన్ మహేష్ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ సుదర్శన్ మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తామన్నారు. ఓ వైపు ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూ మరోవైపు అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మాజీ డైరెక్టర్ మాణిక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సప్త మాతృక ఆలయంలో బోనాలకు అన్ని ఏర్పాట్లు


వర్కల శ్రీహరి

చాంద్రాయణగుట్ట: ఉప్పుగూడ అశోక్‌నగర్‌లోని సప్త మాతృక ఆలయంలో ఈ ఏడాది 20వ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వర్కల శ్రీహరి తెలిపారు. గురువారం ఆయన బోనాల ఉత్సవాల వివరాలు వెల్లడించారు. 20న జరిగే బోనాల ఉత్సవాల్లో ఉదయం నుంచే అమ్మవారికి బోనాల సమర్పణ ఉంటుందన్నారు. అదేరోజు సాయంత్రం ఫలహారపు బండి ఊరేగింపు కొనసాగుతుందన్నారు. 21న తొట్టెల ఊరేగింపు ఉంటుందన్నారు. వైస్ చైర్మన్ వి.సత్యనారాయణ, అధ్యక్షుడు గణేష్, కోశాధికారి జ్ఞానేశ్వర్, సభ్యులు వి.నాగరాజు, టింకు, బాబు, శ్రీధర్, భాను సమన్వయంతో బోనాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు.

బోనాలకు హాజరుకావాలని ఆహ్వానం


మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి ఆహ్వానం అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు


రాంచందర్‌రావుకు ఆహ్వానం అందజేస్తున్న ఆలే జితేంద్ర, ఆలేభాస్కర్ రాజ్


నిరంజన్‌కు ఆహ్వానపత్రాన్ని అందజేస్తున్న దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ ప్రతిథులు


హరికిరణ్‌కు ఆహ్వానపత్రాన్ని అందజేస్తున్న రాజుయాదవ్, విష్ణుగౌడ్, నర్సింగ్‌రావు

గౌలిపురా: గౌలిపురాలోని శ్రీ మహంకాళి మాతేశ్వరి భరతమాత దేవాలయం, శ్రీ కోట మైసమ్మ దేవాలయంలో నిర్వహించే బోనాల జాతర ఉత్సవాలకు హజరు కావాలని కోరుతూ గురువారం గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని ఆలయ కమిటీ ప్రతినిధులు కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అదే విధంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బోనాల ఉత్సవాలకు హజరు కావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఆనంద్ రావు, ముఖ్య సలహదారులు కె.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు బి.వై.శ్రీకాంత్, పాల్గొన్నారు.

రాంచందర్‌రావుకు..

బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావును మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ మాజీ అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్ కోరారు. ఈ మేరకు ఆయనను గురువారం కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గౌలిపురా డివిజన్ అధ్యక్షులు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు..

శాలిబండ: అలియాబాద్‌లోని దర్బార్ మైసమ్మ ఆలయంలో నిర్వహించే బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులు వై.నరేశ్, టి.చందు బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్‌కు ఆహ్వానపత్రాన్ని అందజేశారు.

ఎక్సైజ్ కమిషనర్‌కు...

చాంద్రాయణగుట్ట: 20న జరిగే లాల్‌దర్వాజా బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్‌ను కమిటీ మాజీ చైర్మన్లు సి.బంగ్లా రాజుయాదవ్, కె.విష్ణుగౌడ్, తిరుపతి నర్సింగ్ రావు కోరారు. ఈ మేరకు గురువారం ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

ఉరేసుకొని బాలిక ఆత్మహత్య

సుల్తాన్‌బజార్: ఉరేసుకొని బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటన సుల్తాన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. ఎస్ఐ వేణుధార తెలిపిన వివరాల ప్రకారం ..ఇసామియాబజార్‌కు చెందిన బాలిక(17) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది. గురువారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో బాలిక తన గదిలో ఫ్యానుకు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గుర్తించి కుటుంబ సభ్యులు సుల్తాన్‌బజార్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసును నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో మహాయాగం


మహాయాగంలో ఈఓ అన్నపూర్ణ దంపతులు,చలువాది కిషోర్ దంపతులు

చార్మినార్: బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని మీరాలం మండి మహంకాళేశ్వర ఆలయంలో గత నెల 28 నుంచి కొనసాగుతున్న రుద్ర సహిత త్రి శత చండీ మహా యాగం శుక్రవారం జరిగే మహాపూర్ణాహుతితో ముగియనుంది. గురువారం జరిగిన యాగంలో ఈఓ అన్నపూర్ణ కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధి చలువాది కిషోర్ దంపతులు ఊరేగింపు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు మధుసూదన్‌యాదవ్, బంగారు మైసమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు అనంతోజ్ హన్స్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో 20 రోజుల పాటు దీక్షా పూర్వకంగా వేద పండితులతో ఈ పూజా కార్యక్రమాలు కొనసాగాయి.

ప్రమాదాలను నివారించేందుకే డ్రంకెన్ డ్రైవ్

యాకుత్‌పురా: ప్రమాదాలను నివారించేందుకే పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నమని మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ నయీముద్దీన్ తెలిపారు. స్టేషన్ పరిధిలోని దారుషిఫా సాలార్‌జంగ్ రోటరీ వద్ద గురువారం ఉదయం సిబ్బందితో కలిసి ఆయన ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ డ్రైవ్‌లో మొత్తం మూడు కేసులు నమోదు కాగా జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య ఆటో డ్రైవర్ మద్యం సేవించి ఆటో నడుపుతూ పట్టుపడ్డాడు. ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్సైలు అమర్‌నాథ్ రెడ్డి, నగూర్ పాషా, భాస్కర్ పాల్గొన్నారు.

పార్ట్‌టైమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

గన్‌ఫౌండ్రీ: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని అఖిల విశ్వవిద్యాలయాల పార్ట్‌టైమ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. గురువారం నిజాం కళాశాలలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ ఎస్‌వి.రత్నం, కె.వీరు యాదవ్, ఎ.జానకి రెడ్డి, భారతి, మనోహర్, రంజిత్, యుగేందర్, సతీష్ పాల్గొన్నారు.

నేడు కోట మైసమ్మ మాతేశ్వరికి మహాభిషేకం

చార్మినార్: తెలంగాణలోనే మూడంతస్తుల్లో ఉన్న ఏకైక మందిరం కోట్ల అలీజాలోని కోట మైసమ్మ మాతేశ్వరి అమ్మవారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి అంతస్తులో కోటమైసమ్మ వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తుంది. ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాయకోటి బాబురాజా తెలిపారు. శుక్రవారం ఉదయం 6.01 గంటలకు మాతేశ్వరి మహాభిషేకం, 10 గంటలకు ధ్వజారోహన, శిఖర పూజలతో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయన్నారు.

'బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం'

డబీర్‌పురా: బోనాల ఉత్సవాల్లో భాగంగా కోమటివాడిలోని మరిగెమ్మ ఆలయంలో ఈసారి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ నెల 20న అమ్మవారికి పెద్ద ఎత్తున భక్తులు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. 21న సాయంత్రం అమ్మవారి ఘటం ఊరేగింపు ఉంటుందన్నారు. బోనాల ఉత్సవాలకు ఇప్పటికే ఆలయం వద్ద అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.